APTEL/2009/29308

స్నేహిత

# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

24-02-2026
మంగళవారం
హైదరాబాద్
సంపుటి: 17 । సంచిక: 124
పేజీలు: 04 । వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్

FOLLOW:
https://epaper.expresstelugudaily.com




భవిష్యత్ ఇంజనీరింగ్ ఎక్స్‌లెన్స్ హబ్‌గా
## హార్ట్‌ఫోర్డ్ ఇండియా సెంటర్

## టీజీఎస్ ఆర్టీసీకి 1,085 ఎలక్ట్రిక్ బస్సులు

- పీఎం ఈ-డ్రైవ్ పథకంలో భాగంగా ఎలక్ట్రిక్ బస్సులు
- విద్యుత్ బస్సుల సరఫరాకు ఒటీజీఎస్ఆర్టీసీకి లెక్ట్రా సంస్థకు లెటర్ ఆఫ్ ఇంటెంట్ జారీ
- సీఈఎస్ఎల్ ఆధ్వర్యంలో భాగ్యనగరానికి చేరనున్న అత్యాధునిక రవాణా
- 12 మీటర్ల పొడవుతో లో-ఫ్లోర్ ఏసీ, నాన్-ఏసీ బస్సుల తయారీ
- ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 250 కిలోమీటర్ల మేర నిరంతర ప్రయాణం
- మేక్ ఇన్ ఇండియా నినాదంతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రూపకల్పన




**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తెలంగాణ రవాణా రంగంలో విద్యుత్ వాహనాల శకం మరింత విస్తృతం కానుంది. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తన సేవలలో భాగంగా కొత్తగా 1,085 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రముఖ వాహన తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్ టెక్ లిమిటెడ్ కు టీజీఎస్ఆర్టీసీ లెటర్ ఆఫ్ ఇంటెంట్ మిగతా 2లో...

## ఇరాన్‌ను తక్షణమే వీడాలని భారతీయులకు ఎంబసీ ఆదేశం

- అగ్రరాజ్యం అమెరికా ఇరాన్‌పై దాడి చేసే అవకాశం ఉందన్న అంచనాలతో ఉద్రిక్తత
- అణు చర్చల విఫలం.. భారీగా యుద్ధనౌకలు, ఫైటర్ జెట్లను మోహరించిన ట్రంప్
- పాస్‌పోర్ట్‌లు, ప్రయాణ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని రాయబార కార్యాలయం స్పష్టీకరణ



తెలంగాణ బడ్జెట్ సమావేశాల
# ముహూర్తం ఖరారు




## మార్చి 16 నుంచి 30 వరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- 20న శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- తెలంగాణ వైద్య విధాన పరిషత్ పేరు మార్పు
- ఇకపై 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'
- ఖమ్మంలో టీటీడీకి, జిల్లాల్లో కాంగ్రెస్ కార్యాలయాలకు భూ కేటాయింపులు

2

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారుల సంక్షేమంపై రాష్ట్ర హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 'అభయహస్తం' పథకం కింద ఇళ్ల స్థలాలు, పెన్షన్లు అందజేస్తామన్న హామీని వెంటనే నెరవేర్చాలని ఆదేశించింది. జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసులో విచారణ చేపట్టి, ప్రభుత్వానికి స్పష్టమైన గడువును నిర్ణయించింది. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 250 చదరపు గజాల ఇళ్ల స్థలంతో పాటు, నెలకు రూ.25,000 చొప్పున పెన్షన్ మంజూరు చేసే ప్రక్రియను ఎనిమిది వారాల్లోగా పూర్తి చేయాలని కోర్టు ఆదేశించింది.

## అమ్మాయిలూ.. జాగ్రత్త!!

- పెళ్లి ముసుగులో పొంచి ఉన్న ప్రమాదం!!
- యువతకు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ లేఖ




## 'అభయహస్తం'పై తెలంగాణ హైకోర్టు సంచలన ఆదేశాలు

- 8 వారాల్లోగా 250 గజాల ఇళ్ల స్థలాలు, పెన్షన్లు మంజూరు చేయాలని స్పష్టీకరణ
- ఎన్నికల హామీలను విస్మరిస్తే ప్రజల్లో నమ్మకం దెబ్బతింటుందని వ్యాఖ్య
- లబ్ధిదారుల ఎంపికపై వివరణ కోరిన జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి
- రూ.25,000 నెలవారీ భృతి అమలుపై సర్కారుకు డెడ్‌లైన్
- ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న తెలంగాణ పోరాట యోధులకు దక్కిన భారీ న్యాయం
- అమలులో జాప్యం ఎందుకో చెప్పాలని ప్రభుత్వానికి కోర్టు ఆదేశం

2



## ఆరు గ్యారంటీలే లక్ష్యంగా పోరాటం

- ప్రజా సంక్షేమం కంటే అధికారాన్ని కాపాడుకోవడమే ప్రాధాన్యతని విమర్శ
- గాంధీ కుటుంబానికి నిధులు పంపేందుకే చర్చలు జరుగుతున్నాయని ఆరోపణ
- మహిళలకు రూ.2500, వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ హామీల అమలుపై నిలదీత
- ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించక పేదలు అల్లాడుతున్నారు
- ప్రయోజనాలు అందక 61 మంది మరణించినా ప్రభుత్వంలో చలనం లేదని ఫైర్
- ఆరు గ్యారంటీల అమలు తేదీ ప్రకటించకుంటే భారీ ఉద్యమం తప్పదని హెచ్చరిక
- రేవంత్ ప్రభుత్వంపై బండి సంజయ్ ధ్వజం

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేవలం తన కుర్చీని కాపాడుకోవడంపై మిగతా 2లో...

## జంట జలాశయాల కాలుష్యంపై హైకోర్టు సీరియస్




- హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ కాలుష్యంపై విచారణ
- మురుగు నీరు, పారిశ్రామిక వ్యర్థాలు జలాశయాల్లో కలవడంపై అభ్యంతరం
- ప్రతివాదులుగా జలమండలి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సహా కీలక శాఖలు
- తాగునీటి వనరుల రక్షణలో విఫలమవ్వడంపై న్యాయస్థానం ప్రశ్న
- జలాశయాల నిర్వహణ, ప్రక్షాళనపై సమగ్ర నివేదిక కోరిన ధర్మాసనం
- నాలుగు వారాల గడువు విధిస్తూ కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** భాగ్యనగరానికి దశాబ్దాలుగా దాహార్తిని తీరుస్తున్న హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాల దుస్థితిపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. జలాశయాల్లోకి యథేచ్ఛగా మురుగు నీరు, పరిశ్రమల నుంచి వెలువడే విషపూరిత వ్యర్థాలు చేరుతున్నాయంటూ పత్రికల్లో వచ్చిన వార్తా మిగతా 2లో...

దేశ రాజధానిలో
## బాంబు కలకలం

- ధౌలా కువాన్ ఆర్మీ స్కూల్, లోధి రోడ్డు ఎయిర్ ఫోర్స్ స్కూళ్లకు ఈ-మెయిల్స్
- ఎర్రకోట పరిసరాల్లో హై అలర్ట్
- నిఘా వర్గాల హెచ్చరికలతో ఉలిక్కిపడ్డ ఢిల్లీ
- లష్కరే తోయిబా కుట్రలు ఉన్నాయన్న సమాచారంతో ముమ్మర తనిఖీలు
- చాందినీ చౌక్, మతపరమైన ప్రదేశాలపై ఉగ్రవాదుల కన్ను
- ఐపీ అడ్రస్‌ల వేటలో సైబర్ క్రైమ్ విభాగం




## హైదరాబాద్ మెట్రో సర్కార్ వశం



- ఎల్&టీ నుంచి స్వాధీనానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- మెట్రో రైలు ప్రాజెక్టును పూర్తిగా ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావాలని నిర్ణయం
- రెండో దశ విస్తరణలో భాగంగా 86.1 కిలోమీటర్ల మేర కొత్త మార్గాలు
- రూ.19,579 కోట్ల భారీ వ్యయంతో నగరం నలుమూలలకు అనుసంధానం
- కేంద్ర ప్రభుత్వానికి అందిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక
- పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ నుంచి ప్రభుత్వ నిర్వహణలోకి మారనున్న రవాణా వ్యవస్థ
- ఎల్ అండ్ టీ సంస్థ భవిష్యత్ కార్యాచరణపై సర్వత్రా ఆసక్తి


**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:**
హైదరాబాద్ నగర రవాణా ముఖచిత్రాన్ని మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటివరకు ఎల్&టీ సంస్థ పర్యవేక్షణలో కొనసాగుతున్న మెట్రో రైలు ప్రాజెక్టును పూర్తిగా ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించింది. కేబినెట్ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయం భాగ్యనగర ప్రయాణికులకు ఊరటనిచ్చే అంశంగా కనిపిస్తోంది. నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వమే చేపడితే ప్రయాణ ఛార్జీలు, సౌకర్యాల విషయంలో సామాన్యులకు మరింత వెసులుబాటు కలిగే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

**రెండో దశ విస్తరణపై భారీ కసరత్తు**

నగరం శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో మెట్రో రెండో దశ పనులను అత్యంత ప్రాధాన్యతతో పట్టాలెక్కించాలని సర్కార్ నిశ్చయించుకుంది. మొత్తం మిగతా 2లో...

## తిరుమల లడ్డూ వివాదం.. ఏకసభ్య కమిటీ దర్యాప్తునకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్

- రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీపై స్టే ఇచ్చేందుకు నిరాకరణ
- సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ
- ఇది ఓవర్‌లాపింగ్ కిందకు రాదని స్పష్టం చేసిన కోర్టు
- జంతువుల కొవ్వు లేదని, పామాయిల్ కల్తీ జరిగిందని వెల్లడి
- సీఎం చంద్రబాబు, టీటీడీ, సీబీఐలను ప్రతివాదులుగా చేర్చిన పిటిషనర్
- కోర్టు పర్యవేక్షణలో విచారణ ముగిశాక మరో కమిటీ ఎందుకు?



**నేషనల్ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో నెయ్యి కల్తీ జరిగిందనే వ్యవహారం మరోసారి సుప్రీంకోర్టులో చర్చకు వచ్చింది. ఈ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిటీ దర్యాప్తును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను ధర్మాసనం విచారించింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కమిటీ దర్యాప్తును కొనసాగించవచ్చని, ఇది గతంలో ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధం కాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఒకవైపు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సిట్ దర్యాప్తు పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు మిగతా 2లో...

స్నేహిత
ఎక్స్‌ప్రెస్
24-02-2026
మంగళవారం
హైదరాబాద్
expresstelugudaily.com


# దేశ రాజధానిలో బాంబు కలకలం

**నేషనల్ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపులు మరోసారి కలకలం రేపుతున్నాయి. గతంలో అనేకసార్లు పాఠశాలలకు వచ్చిన బెదిరింపులు నకిలీవని తేలినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అధికారులు ఏ చిన్న అంశాన్ని వదిలిపెట్టడం లేదు. తాజాగా ధౌలా కువాన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్, లోధి రోడ్డులోని ఎయిర్ ఫోర్స్ బాల్ భారతి స్కూళ్లకు బాంబు బెదిరింపులు రావడంతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈమెయిల్ ద్వారా సమాచారం అందిన వెంటనే స్పందించిన పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులను అత్యవసరంగా ఇళ్లకు పంపించాయి. ఢిల్లీ ఫైర్ సర్వీస్, స్థానిక పోలీసులు, బాంబు డిస్పోజల్ యూనిట్లు రంగంలోకి దిగి పాఠశాల ప్రాంగణాలను క్షుణ్ణంగా గాలించాయి. క్లాస్ రూమ్‌ల నుండి ఆటస్థలాల వరకు అణువణువూ తనిఖీలు చేపట్టడంతో అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులలో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది.




**ఉగ్ర ముప్పు పొంచి ఉందన్న నిఘా వర్గాలు**

మరోవైపు నిఘా వర్గాలు అందజేసిన తాజా సమాచారం భద్రతా దళాలను మరింత అప్రమత్తం చేసింది. పాకిస్తాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ ఢిల్లీలో దాడులకు ప్లాన్ చేస్తున్నట్లు ఇంటెలిజెన్స్ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా చారిత్రక కట్టడమైన ఎర్రకోట, అత్యంత రద్దీగా ఉండే చాందినీ చౌక్ ప్రాంతం, పరిసరాల్లోని ముఖ్యమైన మతపరమైన ప్రదేశాలను లక్ష్యంగా చేసుకున్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. గతేడాది ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటనను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అనుమానిత వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచుతూ, వ్యూహాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించారు.

**దర్యాప్తు ముమ్మరం చేసిన భద్రతా ఏజెన్సీలు**

ఈ బెదిరింపు ఈమెయిల్స్ మూలాలను కనుగొనేందుకు సైబర్ క్రైమ్ విభాగాన్ని రంగంలోకి దించారు. ఈ మెయిల్స్ ఎక్కడి నుండి పంపబడ్డాయి, దీని వెనుక ఏవైనా ఉగ్రవాద సంస్థల హస్తం ఉందా లేక ఎవరైనా ఆకతాయిలు కావాలని చేస్తున్నారా అనే కోణంలో విచారణ సాగుతోంది. పాఠశాలల పరిసరాల్లో భద్రతను పటిష్టం చేయడంతో పాటు, మెట్రో స్టేషన్లు, బస్టాండ్లు, బహిరంగ ప్రదేశాల్లో తనిఖీలను ముమ్మరం చేశారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరుతున్నారు. రాజధానిలో భద్రతా పరిస్థితులను ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

## టీజీఎస్ ఆర్టీసీకి 1,085 ఎలక్ట్రిక్ బస్సులు

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పీఎం ఈడ్రైవ్ పథకం ద్వారా కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ సహకారంతో ఈ భారీ ప్రక్రియ ముందుకు సాగుతోంది. నగరాల్లో కాలుష్య రహిత ప్రజా రవాణాను పెంచడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

**అత్యాధునిక సాంకేతికతతో నిర్మాణం**

హైదరాబాద్ నగర రోడ్ల స్థితిగతులు, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ బస్సులను ప్రత్యేకంగా రూపొందిస్తున్నారు. 12 మీటర్ల పొడవు ఉండే ఈ లోఫ్లోర్ బస్సులలో ఏసీ, నాన్‌ఏసీ వేరియంట్లు అందుబాటులో ఉంటాయి. ప్రయాణికులకు కుదుపులు లేని ప్రయాణాన్ని అందించేందుకు బస్సు ముందు, వెనుక భాగాలలో ఆధునిక ఎయిర్ సస్పెన్షన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ బస్సులు కేవలం 45 నిమిషాల్లోనే పూర్తి ఛార్జింగ్ చేసుకునే సదుపాయాన్ని కలిగి ఉండి, ఒకే ఛార్జ్‌తో 250 కిలోమీటర్ల పైగా ప్రయాణించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.

**అందరికీ అందుబాటులో సౌకర్యాలు**

కేవలం సాంకేతికతకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో ఈ బస్సులను డిజైన్ చేశారు. ముఖ్యంగా వీల్‌చైర్ ఉపయోగించే ప్రయాణికుల కోసం బస్సులో ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 3,600 కి పైగా ఎలక్ట్రిక్ వాహనాలను విజయవంతంగా నడుపుతున్న ఒలెక్ట్రా సంస్థకు, ప్రస్తుతం చేతిలో ఉన్న 10 వేల వాహనాల ఆర్డర్లలో ఇది అత్యంత కీలకమైనది. స్థానిక అవసరాలకు తగ్గట్టుగా 'మేక్ ఇన్ ఇండియా' స్ఫూర్తితో ఈ బస్సులను అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

**పర్యావరణ హితమే లక్ష్యం**

పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు విద్యుత్ వాహనాలే సరైన ప్రత్యామ్నాయమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కొత్త బస్సుల రాకతో డీజిల్ వినియోగం తగ్గడమే కాకుండా, శబ్ద కాలుష్యం కూడా గణనీయంగా తగ్గుతుంది. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి రావడం వల్ల సాధారణ ప్రయాణికులకు కూడా విలాసవంతమైన ప్రయాణం చేరువ కానుంది. పీఎం ఈడ్రైవ్ పథకం కింద దక్కిన ఈ ఆర్డర్ సంస్థకు, రాష్ట్ర రవాణా రంగానికి కొత్త ఊపిరిని ఇస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆరు గ్యారంటీలే లక్ష్యంగా పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న శ్రద్ధ ప్రజల అభివృద్ధిపై లేదని విమర్శించారు. ఢిల్లీలోని పెద్దలకు వేల కోట్ల రూపాయలు పంపడంపైనే మంత్రివర్గ సమావేశాల్లో చర్చలు జరుగుతున్నాయని, సామాన్యుల సమస్యలను ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల ప్రకారం మహిళలకు నెలకు రూ.2500లు ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు.

**నిరుద్యోగులు, విద్యార్థులపై నిర్లక్ష్యం**

నిరుద్యోగులకు భృతి, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డులు ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని బండి సంజయ్ నిలదీశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల వేలాది విద్యా సంస్థలు, లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆరోగ్యశ్రీ బకాయిలు పేరుకుపోవడంతో కార్పొరేట్ ఆసుపత్రులు పేదలకు వైద్యం అందించడం లేదని, ఇది ప్రభుత్వ వైఫల్యమేనని స్పష్టం చేశారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన డీఏలు, రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందని మండిపడ్డారు.

**ఆరు గ్యారంటీలే లక్ష్యంగా పోరాటం**

కాంగ్రెస్ ప్రకటించిన 420 హామీలు, ఆరు గ్యారంటీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో, వాటికి ఎంత బడ్జెట్ కేటాయిస్తారో కేబినెట్ సమావేశంలో చర్చించి స్పష్టమైన తేదీని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం తన బాధ్యతలను విస్మరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

**భాగ్యలక్ష్మి ఆలయానికి బీజేపీ ప్రజాప్రతినిధులు**

మంగళవారం పాతబస్తీలోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయ సందర్శనకు బీజేపీ సిద్ధమైంది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి బండి సంజయ్, రామచందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం బీజేపీ కార్యాలయం నుంచి బయలుదేరి భాగ్యలక్ష్మి ఆలయం, అనంతరం లాల్ దర్వాజ మహంకాళి అమ్మవారిని దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.

## హైదరాబాద్ మెట్రో సర్కార్ వశం

(మొదటి పేజీ తరువాయి)

86.1 కిలోమీటర్ల మేర సాగనున్న ఈ విస్తరణ ప్రాజెక్టు కోసం సుమారు రూ.19,579 కోట్ల అంచనా వ్యయాన్ని ఖరారు చేశారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపింది. కేంద్రం కూడా ఈ ప్రాజెక్టు పట్ల సానుకూలంగా స్పందించి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పనులు వేగవంతం కానున్నాయి.

**నిర్వహణ మార్పుతో కొత్త సవాళ్లు**

మెట్రో ప్రాజెక్టును స్వాధీనం చేసుకోవడం వెనుక ఆర్థిక, సాంకేతిక కారణాలు ఉన్నట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఎల్ &టీ సంస్థ ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకునే యోచనలో ఉందన్న వార్తల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమై ఈ నిర్ణయం తీసుకుంది. అయితే భారీ పెట్టుబడితో కూడిన ఈ ప్రాజెక్టును సొంతంగా నిర్వహించడం ప్రభుత్వానికి ఒక సవాలుతో కూడుకున్న పని. ఎల్ &టీ సంస్థ తన వాటాలను, బాధ్యతలను ఏ విధంగా బదిలీ చేస్తుందనే అంశంపై ప్రస్తుతం స్పష్టత రావాల్సి ఉంది.

**ప్రయాణికులకు చేకూరనున్న లబ్ధి**

రవాణా వ్యవస్థ బలోపేతం కావడం వల్ల నగరంలోని ట్రాఫిక్ కష్టాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. రెండో దశ పూర్తయితే విమానాశ్రయం సహా శివారు ప్రాంతాలకు మెట్రో సేవలు అందుబాటులోకి వస్తాయి. ప్రభుత్వం పూర్తి బాధ్యత చేపడితే ప్రజారవాణా వ్యవస్థగా మెట్రో మరింత మెరుగైన ఫలితాలు ఇస్తుందని ప్రభుత్వం నమ్ముతోంది. భవిష్యత్తులో ఈ నిర్ణయం మెట్రో రైలు మనుగడను, విస్తరణను ఏ విధంగా ప్రభావితం చేస్తుందో వేచి చూడాలి.

## జంట జలాశయాల కాలుష్యంపై హైకోర్టు సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

కథనాలను ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం సుమోటోగా స్వీకరించింది. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న తాగునీటి వనరులు ఇలా కలుషితమవ్వడంపై న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేస్తూ విచారణను వేగవంతం చేసింది. జలాశయాల పరిరక్షణ బాధ్యత కలిగిన వివిధ ప్రభుత్వ విభాగాల తీరును హైకోర్టు ఈ సందర్భంగా ప్రశ్నించింది. ఈ వ్యవహారంలో జలమండలి, కాలుష్య నియంత్రణ మండలి, నీటిపారుదల శాఖ, జీహెచ్ఎంసీలను ప్రతివాదులుగా చేర్చుతూ నోటీసులు జారీ చేసింది. తాగునీటి సరఫరా చేసే చెరువుల్లోకి వ్యర్థాలు చేరుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని, పర్యవేక్షణ లోపానికి గల కారణాలేమిటని ధర్మాసనం నిలదీసింది. పర్యావరణ పరిరక్షణ నిబంధనలు గాలికి వదిలేసిన తీరుపై అసహనం వ్యక్తం చేసింది.

జంట జలాశయాల ప్రస్తుత పరిస్థితి, కాలుష్య నివారణకు తీసుకుంటున్న చర్యలపై పూర్తి వివరాలతో కూడిన కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. జలాశయాల చుట్టూ ఉన్న ఆక్రమణలు, వ్యర్థాల విడుదల నిలిపివేతకు చేపట్టిన ప్రణాళికలను నివేదికలో పొందుపరచాలని స్పష్టం చేసింది. దీనికోసం అధికారులకు నాలుగు వారాల గడువు ఇచ్చింది. జలాశయాల మనుగడ ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో కోర్టు జోక్యం చేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## భవిష్యత్ ఇంజనీరింగ్ ఎక్సలెన్స్ హబ్‌గా హార్ట్‌ఫోర్డ్ ఇండియా సెంటర్

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** హైదరాబాద్ కేవలం ఐటీ రంగానికే పరిమితం కాకుండా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, హెల్త్ కేర్, ఏరో స్పేస్, ఫిన్ టెక్ వంటి బహుళ రంగాల్లో ప్రపంచ స్థాయి 'వాల్యూ క్రియేషన్ హబ్'గా ఎదుగుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. సోమవారం నానక్ రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో అంతర్జాతీయ బీమా దిగ్గజం 'హార్ట్‌ఫోర్డ్' ఏర్పాటు చేసిన ఇండియా టెక్నాలజీ సెంటర్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ యువతను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్లోబల్ ఇన్నోవేషన్ ఎకోసిస్టంను అభివృద్ధి చేయడం ద్వారా అంతర్జాతీయ సంస్థలకు హైదరాబాద్‌ను తొలి గమ్యస్థానంగా మారుస్తున్నామని వెల్లడించారు.

**డిజిటల్ ఇంజనీరింగ్‌లో అగ్రస్థానం**

రెండు శతాబ్దాల ఘన చరిత్ర కలిగిన హార్ట్‌ఫోర్డ్ సంస్థ తన అంతర్జాతీయ విస్తరణ కోసం హైదరాబాద్‌ను ఎంచుకోవడం ఇక్కడి డిజిటల్ ఇంజనీరింగ్ ప్రతిభకు నిదర్శనమని మంత్రి శ్రీధర్ బాబు కొనియాడారు. 1.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 1200 మంది ఉద్యోగుల సామర్థ్యంతో ప్రారంభమైన ఈ కేంద్రం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), రిస్క్ ఇంటెలిజెన్స్‌లో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఈ కేంద్రం అమెరికాలోని హార్ట్‌ఫోర్డ్, చికాగో వంటి ప్రధాన నగరాల్లో ఉన్న టెక్నాలజీ కేంద్రాలకు అనుబంధంగా పనిచేస్తూ 'ఇంజనీరింగ్ ఎక్సలెన్స్ హబ్'గా సేవలందిస్తుందని తెలిపారు. ఏఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ రంగాల్లో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను ఈ సంస్థ మరింత పెంచుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

**తెలంగాణే అంతర్జాతీయ సంస్థల చిరునామా**

నగరంలో ఇప్పటికే మారియట్, మెక్‌డొనాల్డ్స్, యూబీఎస్, వ్యాన్‌గార్డ్ వంటి 400కు పైగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు విజయవంతంగా నడుస్తున్నాయని మంత్రి గుర్తు చేశారు. వీటిని కేవలం బ్యాక్ ఎండ్ ఆపరేషన్స్‌కే పరిమితం చేయకుండా, గ్లోబల్ వాల్యూ సెంటర్లుగా మార్చేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. పారదర్శక పాలన, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సంస్కరణలు, మెరుగైన డిజిటల్ మౌలిక సదుపాయాలే అంతర్జాతీయ దిగ్గజాలను తెలంగాణ వైపు ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హార్ట్‌ఫోర్డ్ ప్రెసిడెంట్ మోరిస్ టూకర్, సీఐవో శేఖర్ పన్నాల, ఇండియా ఎండీ సూర్య తమ్మిరాజుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇరాన్‌ను తక్షణమే వీడాలని భారతీయులకు ఎంబసీ ఆదేశం

**నేషనల్ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** పశ్చిమాసియాలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇరాన్‌లో నివసిస్తున్న భారత పౌరుల భద్రతపై ఆందోళన నెలకొంది. ఏ క్షణమైనా అమెరికా దాడులు చేసే అవకాశం ఉందన్న వార్తలు, దేశవ్యాప్తంగా సాగుతున్న విద్యార్థుల ఆందోళనలతో ఇరాన్ గందరగోళంగా మారింది. ఈ పరిస్థితులను గమనించిన టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం అత్యవసర అడ్వైజరీని జారీ చేసింది. జనవరి 5న ఇచ్చిన మార్గదర్శకాలకు కొనసాగింపుగా, ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న భారతీయ విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు కమర్షియల్ విమానాల ద్వారా వెంటనే స్వదేశానికి చేరుకోవాలని సూచించింది. పౌరులంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అల్లర్లు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉంటూ ఎంబసీతో నిరంతరం సంప్రదింపులు జరపాలని అధికారులు ఆదేశించారు.

**అణు చర్చల విఫలం.. యుద్ధానికి సై అంటున్న ట్రంప్**

ఇరాన్, అమెరికా మధ్య జరుగుతున్న అణు చర్చలు ఒక కొలిక్కి రాకపోవడంతో ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరుకున్నాయి. చర్చలు విఫలమైతే ఇరాన్‌పై సైనిక చర్యకు వెనుకాడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు. దీనికి అనుగుణంగానే అమెరికా తన విమాన వాహక నౌకలు, జలాంతర్గాములు, ఫైటర్ జెట్లను పశ్చిమాసియా ప్రాంతంలో భారీగా మోహరించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో మరోసారి అల్లర్లు చెలరేగాయి. అగ్రరాజ్యం ఒత్తిడిని వ్యతిరేకిస్తూ పలు యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. ఇప్పటికే ఇక్కడ జరిగిన తొలి దశ అల్లర్లలో సుమారు 7,105 మంది ప్రాణాలు కోల్పోయారని అమెరికా మానవ హక్కుల సంఘం వెల్లడించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

**పౌరులకు ఎంబసీ కీలక సూచనలు**

ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో ఇరాన్‌లో ఉన్న భారతీయులు తమ పాస్‌పోర్ట్‌లు, ఐడీ కార్డులు, ఇమిగ్రేషన్ పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని ఎంబసీ స్పష్టం చేసింది. ఒకవేళ ఇప్పటివరకు రాయబార కార్యాలయం వద్ద పేర్లు నమోదు చేసుకోని వారు ఉంటే, తక్షణమే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని కోరింది. స్థానిక మీడియా వార్తలను గమనిస్తూ, అత్యవసర సమయాల్లో రాయబార కార్యాలయం అందించే సహాయాన్ని కోరాలని సూచించింది. దేశం విడిచి వచ్చేందుకు ప్రయాణ మార్గాలను వెతుక్కోవాలని, వీలైనంత త్వరగా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. భద్రతా ఏజెన్సీలు ఇరాన్‌లోని పరిణామాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పౌరులకు అవసరమైన మార్గదర్శకాలను అందిస్తున్నాయి.

## తిరుమల లడ్డూ వివాదం.. ఏకసభ్య కమిటీ దర్యాప్తునకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

చేసిన తర్వాత మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని వేయడాన్ని తప్పుబడుతూ బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది.

**ఛార్జ్‌షీట్‌లో వెలుగు చూసిన కల్తీ నిజాలు**

సీబీఐ నేతృత్వంలోని సిట్ సమర్పించిన ఛార్జ్‌షీట్‌లో లడ్డూ తయారీకి సంబంధించిన సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తిరుమల లడ్డూ తయారీలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఆధారాలు లేవని సిట్ పేర్కొన్నప్పటికీ, భారీ స్థాయిలో కల్తీ జరిగినట్లు నిర్ధారించింది. స్వచ్ఛమైన నెయ్యికి బదులుగా సింథటిక్ నెయ్యి, పామాయిల్ వంటి చౌకబారు పదార్థాలను వాడినట్లు దర్యాప్తులో తేలింది. ఈ అక్రమాలకు బాధ్యులైన వారిని గుర్తించి, తదుపరి చర్యలు తీసుకోవడం కోసమే ఏకసభ్య కమిటీని నియమించినట్లు ప్రభుత్వం కోర్టుకు వివరించింది. ఈ క్రమంలోనే సుబ్రహ్మణ్య స్వామి అభ్యంతరాలను తోసిపుచ్చుతూ, ప్రభుత్వ కమిటీ విచారణకు కోర్టు అనుమతిని ఇచ్చింది.

**రాజకీయంగా మారిన లడ్డూ వివాదం**

ఈ పిటిషన్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీటీడీ, సీబీఐలను ప్రతివాదులుగా చేర్చడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఇప్పటికే సిట్ విచారణ ముగిసిన తరుణంలో మరో కమిటీని ఏర్పాటు చేయడం సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన మార్గదర్శకాలను అతిక్రమించడమేనని పిటిషనర్ వాదించారు. అయితే, సిట్ నివేదిక ఆధారంగా తదుపరి పరిపాలనాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ తీర్పుతో తిరుమల లడ్డూ కల్తీకి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునే దిశగా ఏకసభ్య కమిటీ తన దర్యాప్తును వేగవంతం చేసే అవకాశం కనిపిస్తోంది.

## అమ్మాయిలూ.. జాగ్రత్త!!

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** హైదరాబాద్ లో పెళ్లి పేరుతో జరుగుతున్న మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయి. కేవలం ప్రేమ పేరుతోనే కాదు, పెద్దలు కుదిర్చిన సంబంధాల మాటున కూడా కొందరు నయవంచకులు యువతులను మోసం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలపై ఇటీవల హైదరాబాద్ షీ టీమ్స్‌కు ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి అంటూ హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ యువతకు లేఖ రాశారు. ఎలా మోసాలు జరుగుతున్నాయో దానిలో వివరించారు.

**మోసం జరుగుతున్న తీరు ఇదీ..**

ముందుగా సంప్రదాయబద్ధంగా పెళ్లి చూపులు, ఆపై ఎంగేజ్‌మెంట్ జరిపించుకుంటున్నారు. పెళ్లి ఖాయమైంది కదా అనే చనువుతో యువతులకు దగ్గరవుతున్నారు. ఎలాగూ పెళ్ళే కదా.. ఇప్పుడైతే ఏంటి? అని మాయమాటలు చెప్పి, ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి, ఒత్తిడితో శారీరకంగా లోబచుకుంటున్నారు. తీరా తమ కోరిక తీరాక అసలు రంగు బయటపెడుతున్నారు. పెళ్లి పీటలు ఎక్కాలంటే తమకు భారీగా డబ్బు కావాలని, అదనపు కట్నం ఇస్తేనే తాళి కడతామని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పెళ్లి రద్దు చేసుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. నిశ్చితార్థం జరిగిపోవడం, బంధుమిత్రులందరికీ తెలిసిపోవడంతో.. ఇప్పుడు పెళ్లి ఆగిపోతే సమాజంలో తమ పరువు ఎక్కడ పోతుందోనన్న భయంతో చాలామంది యువతులు, వారి తల్లిదండ్రులు ఫిర్యాదు చేసేందుకు వెనుకడుగు వేస్తున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న కేటుగాళ్ళు, అడిగినంత డబ్బు ఇవ్వాలంటూ వేధిస్తున్నారు. పరువు పోతుంది అని భయపడి మౌనంగా ఉంటే, జీవితాంతం నరకం అనుభవించాల్సి వస్తుంది. నిశ్చితార్థం అయినా సరే, పెళ్లి పీటలు ఎక్కేవరకు అప్రమత్తంగా ఉండాలి. పెద్దలు కుదిర్చిన సంబంధమే కదా అని గుడ్డిగా నమ్మొద్దు. అబ్బాయి ప్రవర్తన, స్నేహితులు, అలవాట్లపై ఆరా తీయండి. పెళ్లికి ముందే ఏకాంతంగా కలవడానికి, శారీరక సంబంధానికి ఒత్తిడి చేస్తే కచ్చితంగా అనుమానించండి, ధైర్యంగా తిరస్కరించండి. డబ్బు డిమాండ్ చేసినా, బ్లాక్ మెయిల్ చేసినా భయపడవద్దు. ఫిర్యాదు చేయండి. మోసగాళ్ల చేతిలో చిక్కుకున్న వారు ఎలాంటి భయం లేకుండా ముందుకు రావాలి. మీ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. ఇలాంటి సమస్యలు ఎదురైతే వెంటనే హైదరాబాద్ షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 9490616555కు గానీ, డయల్ 100 కు గానీ కాల్ చేయండి.

## అభయహస్తం'పై తెలంగాణ హైకోర్టు సంచలన ఆదేశాలు

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారుల సంక్షేమంపై రాష్ట్ర హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 'అభయహస్తం' పథకం కింద ఇళ్ల స్థలాలు, పెన్షన్లు అందజేస్తామన్న హామీని వెంటనే నెరవేర్చాలని ఆదేశించింది. జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసులో విచారణ చేపట్టి, ప్రభుత్వానికి స్పష్టమైన గడువును నిర్ణయించింది. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 250 చదరపు గజాల ఇళ్ల స్థలంతో పాటు, నెలకు రూ.25,000 చొప్పున పెన్షన్ మంజూరు చేసే ప్రక్రియను ఎనిమిది వారాల్లోగా పూర్తి చేయాలని కోర్టు ఆదేశించింది. హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శించకూడదని ధర్మాసనం వ్యాఖ్యానించింది.




**లబ్ధిదారుల ఎంపికపై వివరణ కోరిన కోర్టు**

హామీల అమలులో జరుగుతున్న జాప్యంపై హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఇప్పటికే కొంతమందికి ప్రయోజనాలు కల్పించినట్లు ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో, అసలు ఏ ప్రాతిపదికన వారిని ఎంపిక చేశారో తెలియజేయాలని కోర్టు కోరింది. లబ్ధిదారుల గుర్తింపునకు అనుసరిస్తున్న ప్రమాణాలు ఏమిటి, ఇంకా ఎంతమందికి ఈ ప్రయోజనాలు అందాల్సి ఉందనే వివరాలను సమర్పించాలని సూచించింది. "రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఇచ్చే వాగ్దానాలను అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కితే ప్రజాస్వామ్యంపై సామాన్యులకు ఉన్న విశ్వాసం సడలిపోతుంది" అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తన విధానపరమైన నిర్ణయాన్ని మార్చుకుని, పారదర్శకమైన నివేదికను కోర్టు ముందుంచాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**ఉద్యమకారుల సుదీర్ఘ నిరీక్షణకు ఫలితం**

హైకోర్టు వెలువరించిన ఈ తీర్పు తెలంగాణ ఉద్యమకారులలో కొత్త ఆశలను చిగురింపజేసింది. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడుస్తున్నా, తమను గుర్తించి సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని వారు దీర్ఘకాలంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా నిరుపేద కుటుంబాలకు చెందిన ఉద్యమకారులకు ఇళ్ల స్థలం, పెన్షన్ వంటివి అత్యంత ఆవశ్యకంగా మారాయి. ఇప్పుడు న్యాయస్థానమే నేరుగా జోక్యం చేసుకుని ఎనిమిది వారాల గడువు విధించడంతో, ప్రభుత్వం వెంటనే జీవోలు జారీ చేసి పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లాలని ఉద్యమకారుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రాబోయే రెండు నెలల్లో ప్రభుత్వం తీసుకునే చర్యలు ఇప్పుడు అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

# తెలంగాణ బడ్జెట్ సమావేశాల ముహూర్తం ఖరారు

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:**

రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో జరిగిన కేబినెట్ భేటీలో పరిపాలనాపరమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా వైద్యారోగ్య శాఖలో కీలక మార్పు చేస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ పేరును 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'గా మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇది కేవలం పేరు మార్పు మాత్రమే కాకుండా, ద్వితీయ శ్రేణి వైద్య సేవలను మరింత బలోపేతం చేసే ఉద్దేశంతో తీసుకున్న చర్యగా ప్రభుత్వం పేర్కొంది. మరోవైపు హైదరాబాద్ మెట్రోను పూర్తిగా ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించడం రవాణా రంగంలో పెను మార్పులకు సంకేతంగా నిలిచింది.

**అసెంబ్లీ సమావేశాల తేదీలు ఖరారు..**

వచ్చే నెల మార్చి 16వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు గవర్నర్ ప్రసంగం ఉండగా, 17, 18 తేదీలలో ధన్యవాద తీర్మానంపై చర్చ జరగనుంది. ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మార్చి 20వ తేదీన రాష్ట్ర బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈసారి బడ్జెట్ ప్రవేశపెట్టే రోజునే రంజాన్ పండుగ రావడం, అంతకు ముందు రోజే ఉగాది ఉండటంతో పండుగ వాతావరణంలోనే సభ సాగనుంది.

**విద్యా, ధార్మిక రంగాలకు భూ కేటాయింపులు..**

కేబినెట్ నిర్ణయాలలో భూ కేటాయింపులకు పెద్దపీట వేశారు. భక్తుల సౌకర్యార్థం ఖమ్మం జిల్లాలో తిరుమల తిరుపతి దేవస్థానానికి 20 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఆమోదం తెలిపారు. అలాగే మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరు ప్రాంతంలో జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి 70 ఎకరాల విస్తీర్ణంలో స్థలాన్ని కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం వల్ల మారుమూల ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులోకి రానుంది. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయించే ప్రతిపాదనకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.


# ప్రొజెనీ మ్యాపింగ్ ప్రక్రియను 80%శాతం పూర్తి చేయాలి

- బిఎల్వో, బీఎల్ఏ, జీపీఓల సమావేశంలో
- పెద్దేముల్ మండల తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్



**పెద్దేముల్, స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రొజెనీ మ్యాపింగ్ ప్రక్రియను ఆయా గ్రామాల బీఎల్వో, బీఎల్ఏ లు వేగవంతంగా పూర్తి చేయాలని పెద్దేముల్ మండల తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వయా గ్రామాల బిఎల్వోలు,బిఎల్ఏల,వివిధ పార్టీల నాయకులు,జీపీఓలతో ప్రొజెనీ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ..పెద్దేముల్ మండలంలోని 38 గ్రామ పంచాయతీలతోపాటు 29 రెవెన్యూ గ్రామాల్లో ఇప్పటి వరకు సుమారు 66.46% శాతం ప్రొజెనీ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి అయిందని, ఇంకా వేగవంతం చేసి 80% శాతం వరకు పూర్తి చేయాలని కోరారు.ప్రొజెనీ మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా 2002 ఓటర్ లిస్ట్ ప్రకారం కుటుంబ యజమానికి ఎంతమంది వారసులు ఉన్నారు? వారసులు దేశంలో ఎక్కడైనా నివసిస్తూ ఉన్నప్పటికీ వారి వివరాలను వారీ ఎపిక్ నంబర్ సహాయంతో యజమాని ఎపిక్ నంబర్ కు మ్యాపింగ్ చేయడం జరుగుతుందని అన్నారు.సెల్ఫ్ ప్రొజెనీ మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా 2002 ఓటర్ లిస్ట్ లో ఉన్న యజమానికి ఆయన వారసులను 2005 ఓటరులిస్టులో మ్యాపింగ్ చేయడం జరుగుతుందన్నారు.అదే విధంగా 2002 ఓటరు లిస్టులో ఉన్న కుటుంబ యజమానికి ఆయన వారసులలో 40 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న వారి వివరాలను సేకరించి యజమాని ఎపిక్ నంబర్ కు వారి వివరాలను మ్యాపింగ్ చేయడం జరుగుతుందని అన్నారు.అదే విధంగా ఓటరు జాబితాల్లో డబుల్ ఎంట్రీ ఉన్న ఓటర్ల పేర్లను కూడా తొలగించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బిఎల్వో లు, బిఎల్ఏలు,జీపిఓలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివిధ బస్తీలలో కరెంటు మీటర్లు ఇవ్వక పోవడంతో ప్రజలు ఇబ్బందులు



**కుత్బుల్లాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** స్థానిక ఎమ్మెల్యే కేపీ,వివేకానందకి తమ నియోజకవర్గం ప్రజలు తమ కష్టాన్ని తెలిపారు. 30,40 సంవత్సరాల క్రితం వివిధ బస్తీల్లో ప్రభుత్వ,అసైండ్ భూముల్లో నివాసముండి గత కాంగ్రెస్,టిడిపి,బిఆర్ఎస్,ప్రభుత్వాలు పట్టాలు ఇవ్వడం మరి అక్కడ సిసి రోడ్లు,కరెంటు సౌకర్యం కల్పించింది.కానీ కుటుంబాలు పెరిగి వాటిని రెండు మూడు కుటుంబాలుగ విభజించుకున్న సందర్భంలో వారికి కరెంటు మీటర్లు ఇవ్వకపోవడం చాలా బాధాకరం సర్వే నెంబర్లు నిషేధిత జాబితాలో పెట్టి రిజిస్ట్రేషన్ జరగకుండా ఉన్నాయి. కావున ప్రభుత్వం వారి బాధలు గ్రహించి వారికి నోటరీ పై కరెంటు మీటర్లు వచ్చే విధంగా నైనా ప్రభుత్వం ఇచ్చిన జీవోలు సవరించాలని సాయిబాబా నగర్ సూరారం కాలనీ వాజ్పేయి నగర్ శివాలయం నగర్ కృష్ణా నగర్ మొదలగు బస్తీల ప్రజలు తీర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి కరెంటు మీటర్ లేకపోవడంతో ఒకే మీటర్ పై రెండు మూడు కుటుంబాలు కరెంటు కాల్చడం వల్ల విపరీతమైన కరెంటు బిల్లు రావడం మీటర్లు కాలిపోవడం గొడవలు జరుగుతున్నాయి.ఇకనైనా ప్రభుత్వం భూమిలో 75% సర్వే నెంబర్లు ఇల్లు నిర్మించుకున్నట్లయితే అట్టే సర్వే నెంబర్లు నిషేధిత జాబితాలు తొలగించాలని లేనిచో 56,166 జీవో కింద కన్వెన్షన్ డి,డి చేయాలని ఇక్కడ 25 సంవత్సరాల నుండి జీవిస్తున్న వారికి ఈరోజు కరెంటు మీటర్లు ఇవ్వమని చెప్పడం ఎలక్ట్రిసిటీ బోర్డు యొక్క నిర్లక్ష్యమా లేక ఉచిత బస్సు,కరెంటు డబ్బుల వసూల్ కొరక ప్రభుత్వం బీదవారిపై ఉక్కు పాదమా అర్థం కావడం లేదు ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వంపై తమరు అసెంబ్లీలో చర్చించి చట్టబద్ధత తెచ్చే విధంగా ప్రయత్నం చేయాలని వివిధ బస్తికి చెందిన ప్రజలు కోరుకుంటున్నారు.ఈ విషయంపై ఎమ్మెల్యే స్పందించి మాట్లాడుతూ..సంబంధిత అధికారులతో చర్చ జరుపుతానని కానిచో అసెంబ్లీలో చర్చిస్తానని ప్రజలకు మాటిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో వివిధ కాలనీ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పర్యావరణ ప్రేమికుడు,కోలా రవీందర్ ముదిరాజ్,కే.సందీప్ కుమార్,గోపాల రెడ్డి,శేషు,గణపతి,ఎల్.కృష్ణ, మొదలగువారు పాల్గొన్నారు

## అల్లాదుర్గం ప్రజావాణికి రెండు దరఖాస్తులు

- ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి
- రెవిన్యూ తాసిల్దార్ మల్లయ్య



**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** అల్లాదుర్గం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి రెండు అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ మల్లయ్య తెలిపారు.ముప్పారం గ్రామంలో నూతన పంచాయతీ భవనం నిర్మించాలని ఒకరు, గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లు రావడం లేదని మరొకరు దరఖాస్తు చేసుకున్నారు .ఈ సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థులకు పెన్నులు,పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** అల్లాదుర్గం జెడ్పిహెచ్ఎస్,కస్తూర్బా గాంధీ పాఠశాల పదో తరగతి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సోమవారం పెన్నులు, పరీక్ష ప్యాడ్లుపంపిణీ చేశారు.ఆలయ పురోహితులు ప్రవీణ్ శర్మ,ఎంఈఓ లక్ష్మణ్,ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు.గ్రామంలో వెలిసి ఉన్న పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అనుగ్రహంతో పదవ తరగతి పరీక్షల్లో చక్కటి ఉత్తీర్ణత సాధించి పిల్లలు ఉన్నత స్థాయికి వెళ్లాలని సదుద్దేశంతో దేవాలయ కమిటీ తరపున శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదంగా పెన్ను, పరీక్ష ప్యాడ్ తో పాటు,బాసర సరస్వతి క్షేత్రంలో అమ్మవారి దగ్గర అర్చన చేసినటువంటి కుంకుమను పిల్లలకు అందజేశారు.ఇందులో భాగంగా పిల్లలు ఉన్నత స్థాయికి వెళ్లి రాబోయే రోజుల్లో తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీలంకట ప్రవీణ్ శర్మ పంతులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## రజక కుటుంబంపై దాడి చేసి పసిపాపను హత్య చేసిన

# రెడ్ల పై కేసు నమోదు చేయాలి


- రజక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- తుకారం రెడ్డిని సర్పంచ్ పదవి నుండి తొలగించాలి



**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కుమ్మెర జాతరలో దాడికి గురైె రజక,దళిత కుటుంబాలను పాశవికంగా దాడి చేసి పసికందులు చంపిన అగ్రకుల రెడ్డి లపై హత్యా కేసు నమోదు చేసి తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నారాయణఖేడ్ లో రాజీవ్ చౌక్ వద్ద దిష్టి బొమ్మ దగ్ధం చేస్తుండగా పోలీసులు నాయకుల మధ్య ఘర్షణ జరిగిన బొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వివిధ పార్టీలు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. నాగర్ కర్నూలు జిల్లా కుమ్మర జాతరలో రజకులు,దళిత కుటుంబాల మహిళలపై దాడి చేయడమే కాకుండా చంటి పిల్లను హత్య చేసిన భూస్వామ్య దొరలు శ్రీనివాసరెడ్డి,మధు రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, సతీష్ రెడ్డి ఇతర గుండాలపై తక్షణం హత్యానేరం 103 భారత న్యాయ సంవిధాన్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి తక్షణం అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాడి చేసిన అగ్రకుల పెత్తందారులపై హత్య నేరం కింద కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వారిని పోలీసులు అరెస్టులు చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రభుత్వానికి,పోలీసులకు హెచ్చరించారు. దాడి చేసిన అగ్రకుల భూస్వాములు అధికార పార్టీకి చెందిన వారు కావడంతో కేసును నీరు కార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు.దాడి చేసిన భూస్వాములను కఠినంగా ఇచ్చేంతవరకు పార్టీ అండగా ఉంటుందని రాష్ట్రవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు.నాగర్ కర్నూల్ మండలంలోని కుమ్మెరలో మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 15 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించారు. ఈ క్రమంలో బుధవారం కుమ్మెర గ్రామానికి చెందిన చిలికేశ్వరం చంద్రకళ, (భర్త లేట్ జంగయ్య ) వాళ్ళ అమ్మ మరో మహిళతో కలిసి దర్శనానికి వెళ్ళింది.ఈ క్రమంలో గుడిలో ఉన్న ఉంద్యాల శ్రీనివాస్ రెడ్డి,మధు రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి మరో నలుగురు అగ్రకుల భూస్వాములు దళిత రజక కుటుంబాలను గుడిలోకి రానీయకుండా అడ్డుపడ్డారని అన్నారు. 100 రూపాయలు ఇస్తేనే గుడిలోనికి రావాలని డిమాండ్ చేయడంతో డబ్బులు ఎందుకు ఇవ్వాలని దళిత,రజక మహిళలు ప్రశ్నించగా మీరు తక్కువ జాతి వాళ్లంటూ వారిపై దుర్భాషలాడారనిఅన్నారు. రజక, దళిత మహిళలను వారి కుటుంబ సభ్యులను గుడిలోనికి రానీయకుండా కిందికి త్రోసేశారు. గుడి పక్కనే ఉన్న కొబ్బరికాయల గోడౌన్ లోకి తీసుకెళ్లి ఇష్టమొచ్చినట్టు కాళ్లతోనూ,రాడ్లతోనూ కొట్టారు.మౌనిక అనే మహిళ సంకలో ఉన్న చిన్న పాపను పక్కనపెట్టి మహిళలు వారి కాళ్లపై పడి వేడుకున్న కూడా కనికరం చూపలేదు.ఈ దాడిలో ఆ చిన్న పాపను శ్రీనివాస్ రెడ్డి మధు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి అనే వ్యక్తులు కాళ్లతో తన్నడంతో తీవ్రంగా గాయపడ్డ చంటిపాప శనివారం మృతి చెందింది. దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు.అరెస్టులు సైతం చేయకుండా బాధితులపైనే కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నారాయణఖేడ్ కార్యదర్శి రమేష్ సిపిఐ పార్టీ జిల్లా నాయకులు చిరంజీవి అంబేద్కర్ పూలే సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు రహీం,ఆర్పిఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏ.జీవన్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొతారి నర్సింలు బిఎస్పి అధ్యక్షులు ఎం.పందరి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బి.రాజు, శివాజీ, రవి కుమార్,నేషనల్ ఉమెన్స్ జిల్లా కార్యదర్శి ఎండి.మొయినోదిన్ ఖురేషి,యస్.నర్సింలు,సంగమేష్, బీఎస్పీ నాయకులు శివకుమార్ ముదిరాజ్,సామాజిక నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ మహాదేవలంలో అన్నదాన వితరణ


- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాతకు ఘన సన్మానం



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలంలోని కారేగాం శివారులోని స్వయంభూగా వెలిసిన శ్రీ స్వయంభూ మహదేవాల యంలో స్వామివారికి ప్రతినిత్యం పూజలు,అభిషేకాలు,నిత్య సోమవారం అన్నదాన కార్యక్రమాలు దేదీప్యమానంగా కొనసాగుతున్నాయి. గత సం.కాలంలో స్వామివారి ఆలయం పునర్నిర్మానం చేసుకుని ఆయా గ్రామాలకు చెందిన భక్తులు చేత నిత్య పూజలు,అన్నదాన కార్యక్రమాలు, హోమాలు,యజ్ఞాలు వంటి కార్యక్రమా లను స్వామివారి అందుకోంటున్నారు. అందులో భాగంగా సోమవారం రోజున హెగ్డోలి గ్రామ వాస్తవ్యులు గట్ల కళావతి రవీందర్ కుటుంబ సమేతంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గట్ల కళావతి రవీందర్ కుటుంబ సభ్యులకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి దీపక్ స్వామి మాట్లాడు తూ...సుమారు 140 సంవత్సరాల క్రితం ఈ మహదేవ్ గుట్టలో స్వయంభుగా శివలింగం వెలిసిందని.ఈ లింగాన్ని దర్శించుకోవడానికి నడకదారి కూడా ఉండేది కాదని.ఈ లింగాన్ని కారేగాం గ్రామస్తులతో పాటుగా చుట్టు పక్కలా ఉన్న గ్రామస్తులందరూ కలిసి లింగాన్ని దర్శించుకోవడానికి ఒక మార్గాన్ని ఏర్పాటు చేశారని అన్నారు.సంవత్సరం క్రితమే స్వామివారి ఆలయాన్ని పునర్నిర్మానంలో భాగంగా ప్రాణప్రతిష్ట చేయడం జరిగిందన్నారు.అప్పటినుండి ఈ ఆలయంలో వేలాది భక్తులు నిత్యం పూజలు,అభిషేకాలు,ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాలు నిర్విరామంగా నిర్వహిస్తూ స్వామివారి కరుణకటాక్షాలు పొందుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మహిళా సెక్యూరిటీ గార్డ్ కార్మికురాలికి రావలసిన వేత్తనం ఇప్పించాలి

- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కుత్బుల్లాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలోని ఎస్ ఆర్ ఎఫ్ సెక్యూరిటీ ఏజెన్సీలో సెక్యూరిటీ గాడ్స్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా, మహిళా సెక్యూరిటీ సరిత కార్మికురాలు, కొన్ని అనివార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది.మహిళా సెక్యూరిటీ సరితకి రావలసిన గత సంవత్సరం 2025,లో సెప్టెంబర్ నెల మొత్తం వేతనం రూ.19500/రూపాయలు ఇవ్వాల్సి ఉండగా,ఎస్ఆర్ఎఫ్, సెక్యూరిటీ ఏజెన్సీ మహిళా సెక్యూరిటీ కి వేత్తనం ఇవ్వకుండా మహిళా సెక్యూరిటీ అని చూడకుండా కార్మికురాళ్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పంపించేవాడు. సెక్యూరిటీ కార్మికురాలికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రుల ద్వారా తెలుసుకొని,బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ మహిళా కార్మికురాలుకి జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "ఎస్ఆర్ఎఫ్" సెక్యూరిటీ ఏజెన్సీ దగ్గరికి వెళ్లి మహిళ సెక్యూరిటీ సరితకి,గత సంవత్సరం 19500 వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి కార్మికురాలు సరితకి రావాల్సిన వేత్తనం ఇప్పించడం జరిగింది.మహిళా సెక్యూరిటీ కార్మికురాలు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిల్,సుదర్శన్,జగన్, కిరణ్ పాల్గొన్నారు.



## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి



**మిర్యాలగూడ, స్నేహిత ఎక్స్ ప్రెస్:** అల్ ఇండియా బంజారా సేవా సంఘం మిర్యాలగూడ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీశంకర్ నాయక్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, మున్సిపల్ ఛైర్మన్ చిలుకూరి సుధా బాలు, వైస్ ఛైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, గిరిజన నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయం నుండి మొదలై బంజారా భవన్ వరకు సేవాలాల్ మహారాజ్ స్వామి ఉత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బంజారా భవన్లో గిరిజన సంప్రదాయ బద్దంగా భోగ్ బండార్ నిర్వహించి ప్రత్యేక పూజల అనంతరం మినీ రవీంద్ర భారతిలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ గోర్ బంజారా సమాజానికి నిజమైన దైవం, ఆధ్యాత్మిక మార్గదర్శకుడు సంత్ సేవాలాల్ మహారాజ్.. 18వ శతాబ్దంలోనే బంజారాల సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడేందుకు ఆయన ఎనలేని కృషి చేశారన్నారు కర్ణాటకలో జన్మించిన సేవాలాల్, అహింస, శాకాహారం, ధర్మం, క్రమశిక్షణ పాటించాలని బోధించారు. మతమార్పిడులను, మూఢనమ్మకాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారని అన్నారు. సేవాలాల్ మహారాజ్ కేవలం ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదు, ఒక గొప్ప దార్శనికుడు, భవిష్యత్తులో వాహనాల వాడకం (ఎడ్లు లేని బండ్లు), నీటి ఎద్దడి గురించి ఆయన ఆనాడే చెప్పారని, .అంత ముందు చూపు కలిగిన మహా జ్ఞాని అని అన్నారు. సేవాలాల్ మహారాజ్ మనకు ఆత్మగౌరవాన్ని ప్రసాదించారు.. ఆయన తండాల అభివృద్ధికి, విద్యకు, స్త్రీల గౌరవానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు అని అన్నారు. "సేవాలాల్ మహారాజ్ చూపిన అహింసా మార్గంలో నడుస్తూ, బంజారా సమాజం విద్యావంతంగా, ఆరోగ్యంగా, ఐకమత్యంతో ముందడుగు వేయాలి. ఆయన ఆశయాలను సాధించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ప్రజా ప్రభుత్వం లో గిరిజనులకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. అనంతరం గిరిజన నాయకులు, కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గం గిరిజన నాయకులు, గిరిజన ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ఉద్యోగుల డిఏ బకాయిలు

# వెంటనే చెల్లించాలి

**టిఎస్.సిపియస్ ఈయూ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్**



**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఈనెల 20 నుంచి 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయిలో డిఏ బకాయిలు చెల్లించాలంటూ టీఎస్ సిపిఎస్ ఈయు ఆధ్వర్యంలో నిరసనలు తెలుపుతున్నారు.అందులో భాగంగా ఈరోజు ఖమ్మం జిల్లాలో పలుచోట్ల నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సిపిఎస్ ఉద్యోగ,ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలంటూ ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, జీళ్ళ చెరువు కాంప్లెక్స్ మీటింగ్ లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్లే కార్డ్స్ తో జరిపిన నిరసన కార్యక్రమంలో టీఎస్ సిపిఎస్ ఈయు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ మాట్లాడుతూ..సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డిఏ బకాయిలను వాయిదాల రూపంలో చెల్లించటం బాధాకరమని, ప్రభుత్వం సకాలంలో వీటిని చెల్లించకుండా వాయిదాల సంఖ్యను పెంచుకుంటూ పోవడం వలన ప్రస్తుతం ఆ వాయిదాల సంఖ్య 60 కు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వాయిదాల రూపంలో రావాల్సిన మొత్తం సుమారు 1200 కోట్లకు చేరుకోవడంతో సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతినెలా పెండింగ్ బిల్లులకై చెల్లిస్తున్న 750 కోట్ల రూపాయలను సిపిఎస్ ఉద్యోగుల డి ఏ బకాయిలు క్లియర్ చేయటానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి పాత పెన్షన్ పునరుద్ధరణ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఈరోజు జరిగిన నిరసన కార్యక్రమాల్లో టీఎస్ సిపిఎస్ ఈయు ఖమ్మం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ భాను,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు శ్వేత మరియు నరసింహారావు, శ్రీకాంత్,మోహన్,రవికృష్ణ తదితర సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు



**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఖేడ్ పట్టణంలో తూర్పాభిముఖంగా వెలసిన శ్రీభక్త మార్కండేయ ఆలయం ప్రథమ వార్షికోత్సవాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. వేదపండితులు బ్రహ్మశ్రీ గురురాజు శర్మ వారి శిష్యబృందం ఆధ్వర్యంలో గణపతి హోమం, ప్రత్యేక అభిషేకం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. అనంతరం శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.దత్తాత్రేయ ఆలయం నుంచి శ్రీభక్త మార్కండేయ ఆలయం వరకు ఉత్సవ విగ్రహాల శోభాయాత్ర నిర్వహించగా భక్తులు భజనలు, మహిళల కోలాటాలు, సీతమ్మ జడకొప్పు కార్యక్రమాలతో పాల్గొన్నారు. అన్నప్రసాద వితరణ చేపట్టారు.అఖిల భారత సాధు సంతుల రాష్ట్ర ప్రతినిధి, కొండాపూర్ హనుమాన్ ఆలయం పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్,అంతర్గాం రుక్మిణి పాండురంగ ఆలయం పీఠాధిపతి కరణ్ గజేంద్రభారతి మహారాజ్ లు దివ్య ప్రవచనాలు ఇచ్చారు.పలువురు ప్రముఖులు ఆలయాన్ని దర్శించుకోగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## మాజీ మంత్రి మొహమ్మద్ ఫరీదోద్దీన్ నివాసంలో ఏర్పాటు ఇఫ్తార్ విందు



**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మొహమ్మద్ యూనుస్,మాజీ మున్సిపల్ చైర్మన్ మంకల్ సుభాష్,కౌన్సిలర్లు జహంగీర్, అక్రమ్,అతిక్ అక్కని,రంగ అరుణ్ కుమార్,మొహమ్మద్ జమీల్ , మొహమ్మద్ నిజాం,అదేవిధంగా పార్టీ నాయకులు మొహమ్మద్ కుతుబుద్దీన్,మొహమ్మద్ తాజుద్దీన్, శ్రీకాంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ సతీష్, డాక్టర్ నసీర్,బిజీ సందీప్,బాల్ రెడ్డి,మొహమ్మద్ షాహిబ్,మొహమ్మద్ మోయిన్,ముదస్సిర్ తదితరులు ఉన్నారు.

## మన ఇసుక వాహనం యాప్ ద్వారా పోతంగల్ ఇసుక పాయింట్ కు అనుమతి ఇవ్వాలి

- రోడ్డుపై బైఠాయించి నిరసన,ధర్నా చేసిన ట్రాక్టర్ యజమానులు
- జీవనోపాధి కల్పించాలని ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసిన ట్రాక్టర్ యజమానులు,కూలీలు,డ్రైవర్స్





**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పొతంగల్ మంజీర ఇసుక పాయింట్ నుంచి మన ఇసుక మన వాహనం యాప్ ద్వారా ఇసుకకు అనుమతులు ఇచ్చి పలువురికి జీవనోపాది కల్పించాలని కోరుతూ సోమవారం పోతంగల్ గ్రామ టాక్టర్ యజమానులు, డ్రైవర్స్,కూలీలు రోడ్డుపై బైఠాయించి నిరసన,ధర్నాలు చేసిన ఘటన నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజక వర్గం పోతంగల్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది.ఈ సందర్భంగా ట్రాక్టర్ యజమానులు మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఇసుక మన వాహనం యాప్లో పోతంగల్ పాయింట్ చూపించడం లేదని.దీంతో పోతంగల్ పాయింట్ నుంచి ఇసుక రవాణా జరగక టాక్టర్ యజమానులు,ఇసుక కూలీలు,డ్రైవర్స్ ల కుటుంబాలు ఆర్థికంగా చితకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వరకు పోతంగల్ ఇసుక పాయింట్ నుంచి ఇసుక రవాణా జరిగి అటు ఇసుక కూలీలు ఇటు టాక్టర్ యజమానులు,డైవర్లు జీవనొపాది పొందేవారని. గత రెండు నెలలుగా పోతంగల్ మంజీర కేంద్రంగా ఇసుక అనుమతులు లేక,వాయిదాల రూపంలో తీసుకున్న ట్రాక్టర్లకు కిస్తులు కట్ట లేక, పలు కుటుంబాలు ఆర్థికంగా చితికల పడి,సరైన జీవన ఉపాధి లభించక నానా అవస్థలకు గురవుతున్నామని తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు.ఇకనైనా అధికారం మా ఆవేదనను ఆలకించి పోతంగల్ ఇసుక పాయింటుకు త్వరగా అనుమతులు ఇచ్చి మన ఇసుక మన వాహనంలో పొతంగల్ ఇసుక పాయింట్ ను అందుబాటులోకి తీసుకువచ్చి మాకు జీవన ఉపాధి కల్పించాలని వారు కోరారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**ప్రాణాలు కాపాడుకోవాలి: సిఐ రేణుక రెడ్డి**




**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** అల్లాదుర్గ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేషనల్ హైవే 161 పైన సెకండ్ పేజ్ అండ్ అలైవ్ ప్రోగ్రాంకు సంబంధించి వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని సీఐ రేణుక రెడ్డి సోమవారం వాహనదారులకు అవగాహన కల్పించారు.వారు మాట్లాడుతూ..40, 60,80, స్పీడ్ లో వెళ్లే వాహనాలు ఏ ఏ లైన్ లో వెళ్లాలో అతివేగం వలన మరియు తాగి డ్రైవింగ్ చేయడం వల్ల ఎక్కువ యాక్సిడెంట్ జరుగుతున్నాయని హెల్మెట్ వాడకపోవడం వల్ల మృతుల సంఖ్య పెరుగుతున్నదని అందరూ ట్రాఫిక్ నియమాలు పాటించి తమ తమ ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శంకర్, నేషనల్ హైవే సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాంలు అన్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ఎల్లమ్మ చెరువు సమీపంలో 27 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి కల్వర్టు నిర్మాణ పనులను సోమవారం వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజా పాలన సాగిస్తుందని పేర్కొన్నారు. గ్రామాలలో అన్ని మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తూ గ్రామ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రావు, ప్రధాన కార్యదర్శి,బాలకిషన్,కాగితంపల్లి మాజీ సర్పంచ్ బాల్రాజ్, ఉపసర్పంచ్ పాండు,వార్డ్ మెంబర్లు భూమమ్మ, యాదగిరి, నాయకులు బేతయ్య, శ్రీశైలం,సదానందం,గఫర్,తదితరులు ఉన్నారు

## నాగర్ కర్నూలు కుమ్మెర జాతర ఘటన బాధాకరం

**గాజీపూర్ గ్రామంలో కొవ్వొత్తులతో నిరసన**



**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతర లో జరిగిన ఘటన చాలా బాధాకరమని పలు యువజన సంఘాల నాయకులు అన్నారు.ఈ మేరకు సోమవారం రాత్రి పెద్దేముల్ మండల పరిధి లోని గాజీపూర్ గ్రామంలో నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలో జరిగిన ఘటనను వ్యతిరేకిస్తూ..అంబేద్కర్ యువజన సంఘంతో పాటు ఆయా యువజన సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతర లో రెండు నెలల చిన్నారి అకారణంగా ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో గాజీపూర్ యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో మెరిసిన జిల్లా పోలీసులు

- జిల్లాకు 15 పతకాలు
- పోలీసులకు జిల్లా ప్రజల అభినందనల వెల్లువ
- విజేతలను అభినందించిన జిల్లా ఎస్పీ



**వికారాబాద్, స్నేహిత ఎక్స్ ప్రెస్:** రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో మెరిసిన వికారాబాద్ జిల్లా పోలీసులు.ఇటీవల సైబరాబాద్ వేదికగా నిర్వహించిన '4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ & స్పోర్ట్స్ మీట్ 2026' లో చార్మినార్ జోన్ తరపున పాల్గొని, అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన జిల్లా పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సోమవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.ఈ క్రీడా పోటీల్లో వికారాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారులు వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొని మొత్తం 15 పతకాలను (1 గోల్డ్, 7 సిల్వర్, 7 బ్రాంజ్) సాధించి జిల్లా ప్రతిష్టను రాష్ట్ర స్థాయిలో చాటారు.ముఖ్యంగా, అథ్లెటిక్స్ విభాగంలో కె.స్వాతి హైజంప్‌లో బంగారు పతకం సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. వెండి పతకాలు సాధించిన వారిలో బాడ్మింటన్ డబుల్స్‌లో డి సి ఆర్ బి సిఐ పి.నవీన్ కుమార్,వాయిట్ లిఫ్టింగ్ (60Kg)లో కె. స్వాతి,ఆర్మ్ రెస్లింగ్ (100Kg)లో బి. నర్సింహులు, ఆర్మ్ రెస్లింగ్ (85Kg)లో మహేందర్, ఆర్మ్ రెస్లింగ్ (60Kg) మరియు టేక్వాండో (60Kg) విభాగాల్లో శ్రీనివాస్, బాక్సింగ్ (65Kg)లో రెహమతుల్లాలు ఉన్నారు. అలాగే, కాంస్య పతక విజేతలలో ఆర్మ్ రెస్లింగ్ (65Kg)లో బి. కావ్య,ఆర్మ్ రెస్లింగ్ (55Kg)లో స్వాతి, వాటర్ స్పోర్ట్స్ (కనోయింగ్ 200 మీటర్లు)లో మన్సూర్, స్విమ్మింగ్ (100 మీటర్లు)లో రవీందర్, హ్యామర్ త్రోలో జై ఆనంద్,బాక్సింగ్ (70Kg)లో ప్రకాష్ మరియు మహిళల ఖోఖో జట్టు (3వ స్థానం) నిలిచారు.

ఈ సందర్భంగా విజేతలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ..నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణలో బిజీగా ఉంటూ,విధి నిర్వహణలో ఎంతో ఒత్తిడి ఎదుర్కొంటున్నప్పటికీ, క్రీడల పట్ల మక్కువతో సమయం కేటాయించి పతకాలు సాధించడం నిజంగా గర్వకారణం అన్నారు.ఒక పోలీస్ అధికారికి వృత్తిపరమైన నైపుణ్యంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం చాలా ముఖ్యం అని తెలిపారు. క్రీడలు ఈ రెండింటిని పెంపొందించడమే కాకుండా మనలో టీమ్ వర్క్ (జట్టు స్ఫూర్తి) మరియు క్రమశిక్షణను నింపుతాయి. గెలుపోటముల కంటే క్రీడల్లో పాల్గొనడం, మన ప్రతిభను నిరూపించుకోవడం ముఖ్యం. ఈ గెలుపు కేవలం మీకు మాత్రమే కాదు,చార్మినార్ జోన్ మరియు వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ మొత్తానికి గర్వకారణం" అని, మీరు సాధించిన ఈ పతకాలు తోటి సిబ్బందికి పెద్ద స్ఫూర్తినిస్తాయి. భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు జిల్లా పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం ఉంటుందని, జాతీయ స్థాయిలో కూడా మన జిల్లా పేరు మారుమోగేలా మీరు కృషి చేయాలని" ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆర్. ఐ డేవిడ్ విజయ్ కుమార్,డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## హైదరాబాద్‌లో పారడాక్స్ మ్యూజియం ప్రారంభం




**హైదరాబాద్, స్నేహిత ఎక్స్ ప్రెస్:** అద్భుతాల ప్రపంచంలోకి మునిగిపోండి! సోమాజిగూడలోని ప్రణవ వన్ హైదరాబాద్ భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో పారడాక్స్ మ్యూజియంను సోమవారం ప్యారడాక్స్ మ్యూజియాన్ని నటి నిధిఅగర్వాల్, ప్యారడాక్స్ మ్యూజియం ఇండియా డైరెక్టర్ సతీశ్ యాదవ్, ప్యారడాక్స్ మ్యూజియం ప్రధాన నిర్వహణాధికారి నదియా రోదితి ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ గ్లోబల్ ఎడ్యుటైన్‌మెంట్ శక్తికేంద్రం కళ, విజ్ఞానం మరియు ఆప్టికల్ ఇల్యూషన్లను సమ్మిళితం చేసి మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. 2022లో మిల్టోస్ కంబౌరిడెస్ సాకిస్ టానిమానిడిస్ స్థాపించిన పారడాక్స్ మ్యూజియం మొదట ఒస్లోలో ప్రారంభమై, అనంతరం లండన్, పారిస్, మియామి, స్టాక్‌హోమ్, బెర్లిన్, షాంఘై, బార్సిలోనా, ముంబై వంటి 16 ప్రఖ్యాత నగరాలలో 40 లక్షల మందికి పైగా సందర్శకులను ఆకట్టుకుంది.



సందర్శకులను ఆకట్టుకునే 50కి పైగా మైండ్‌బెండింగ్ ప్రదర్శనలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. వాటిలో జీరో గ్రావిటీ రూమ్, ఇన్ఫినిటీ వెల్, పారడాక్స్ టన్నెల్, పారడాక్స్ సోఫా, వాకింగ్ కేలైడోస్కోప్, మిర్రర్ మేజ్ మరియు ఏమ్స్ రూమ్ ఉన్నాయి. హైదరాబాద్ కేంద్రంలో ప్రత్యేకంగా స్థానిక శైలిని ప్రతిబింబించే ప్రత్యేక ఏర్పాట్లు మరియు "మెల్టింగ్ ఆర్ట్" ఇన్‌స్టాలేషన్లు కూడా ఉన్నాయి. అన్ని వయసుల వారికి అనువుగా రూపొందించిన ఈ 60 నుంచి 90 నిమిషాల అనుభవం నవ్వులు, వాస్తవాన్ని తారుమారు చేసే వినోదం మరియు పజిల్‌లను ఇష్టపడే కుటుంబాలకు ఎండ్లెస్ ఫోటో అవకాశాలతో కూడిన అద్భుతమైన సమ్మేళనాన్ని అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వినూత్న అనుభవాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న పారడాక్స్ మ్యూజియం ఇప్పుడు హైదరాబాద్ నగరంలో ప్రారంభమైంది. పరస్పర క్రియాశీల వినోద రంగంలో అగ్రగామిగా నిలిచిన ఈ సంస్థ, విద్య, వినోదాన్ని సమన్వయపరిచే ప్రత్యేక ప్రదర్శనలతో ప్రసిద్ధి చెందింది.

ప్రపంచంలోని వివిధ దేశాల్లో 1,200కు పైగా ప్రదర్శనలను ఏర్పాటు చేసిన ఈ మ్యూజియం ఇప్పటివరకు 40 లక్షలకు పైగా సందర్శకులను ఆహ్వానించింది. మొత్తం 15,000 చదరపు మీటర్లకు పైగా విస్తీర్ణంలో విస్తరించిన ఈ కేంద్రాలు ఓస్లో, మియామి, బెర్లిన్, పారిస్, లండన్, ముంబై వంటి ప్రముఖ నగరాల్లో విజయవంతంగా కొనసాగుతున్నాయి.



## కేసారం గ్రామంలో తొలి గ్రామ సభ ఘనంగా నిర్వహణ

- త్రాగునీరు, మురికికాలువలు, అండర్ డ్రైనేజీపై కీలక నిర్ణయాల
- త్వరలోనే సీసీ కెమెరాలు బిగింపు
- సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య

**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కేసారం గ్రామంలో సోమవారం తొలి గ్రామ సభ ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై చర్చలు జరిపి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ గ్రామ సభ గ్రామ పంచాయతీ సెక్రటరీ రవి ఆధ్వర్యంలో సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ప్రధానంగా గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్య,మురికికాలువల నిర్వహణ, అండర్ డ్రైనేజీ సదుపాయాలపై సమగ్రంగా చర్చించారు. గ్రామ ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న సర్పంచ్ కిష్టయ్య మాట్లాడుతూ..గ్రామాభివృద్ధి మా ప్రధాన ధ్యేయం అన్నారు. త్రాగునీరు,పారిశుధ్యం వంటి ప్రాథమిక సమస్యలను అతి త్వరలోనే పరిష్కరిస్తాం"అని హామీ ఇచ్చారు.అలాగే గతంలో ఏర్పాటు ప్రతి చేసిన వీధి దీపాల నిర్వహణపై గ్రామ సభలో చర్చకు వచ్చింది దీనిపై గ్రామ ప్రజలు ప్రశంసలజల్లు అలాగే గ్రామ భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రవి,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,జిపిఓ బాలరాజ్, ఆశా కార్యకర్త లక్ష్మి,అంగన్వాడీ టీచర్ నిర్మల, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్,టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్,మిషన్ భగీరథ లైన్మెన్ ప్రశాంత్ గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.తొలి గ్రామ సభలోనే సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం కావడం గ్రామ ప్రజల్లో ఆశాభావాన్ని నింపింది.

## కిష్టంపేటలోని శ్రీ రాజ రాజేశ్వర దేవాలయంలో అన్న ప్రసాద వితరణ



**రాయికల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** హిందూ సాంప్రదాయం ప్రకారం, అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని చెబుతుంటారు. ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఇతరుల కడుపు వెంటనే నింపొచ్చు. అంతేకాదు దీని వెనుక అనేక కారణాలున్నాయంట. అందుకే అన్నదానం అన్నిదానాల కన్నా ప్రధానమైందని పండితులు చెబుతుంటారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లోని శ్రీ రాజ రాజేశ్వర దేవాలయం లో సోమవారం రోజున శ్రీ రాజరాజేశ్వర స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, పరిసర గ్రామ ప్రజలు పాల్గొని శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వర స్వామి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు మ్యాకల మారుతీ, మ్యాకల రాజశేఖర్,మ్యాకల ప్రతాప్, మ్యాకల శేషి, కిరణ్ పాల్గొన్నారు.

## బొల్లం హన్మంత్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం


**తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి**



**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పెద్దేముల్ మండలం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొల్లం హన్మంత్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గోపాల్ పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొల్లం హన్మంత్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. స్థానిక నాయకులు ద్వారా విషయాన్ని తెలుసుకున్న తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సోమవారం గోపాల్ పూర్ గ్రామంలోని ఆయన నివాసానికి చేరుకొని హన్మంత్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్,పెద్దేముల్ గ్రామ ఉపసర్పంచ్ డివై ప్రసాద్,హన్మంత్ రెడ్డి కుటుంబ సభ్యులు బొల్లం బిచ్చి రెడ్డి, బొల్లం గోపాల్ రెడ్డి, బాలవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,నరేందర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ కుమార్, రాములు,యువ నాయకులు శ్రీనివాస్ గౌడ్,బంగ్ల రవి కుమార్ రెడ్డి,అజయ్ రెడ్డి,పగిడ్యాల మాధవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ హాల్టికెట్లు ఇవ్వకుంటే ఆందోళన తప్పదు

**బిఆర్ఎస్వి నేత అశ్వంత్ కుమార్ హెచ్చరిక**



**కుత్బుల్లాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా విద్యార్థులు పరీక్షలు రాయకుండా హాల్ టికెట్ ఇవ్వట్లేదు అనే సమాచారం మేరకు సోమవారం బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు అశ్వంత్ కుమార్ స్థానిక బి ఆర్ ఎస్ వి నాయకులు తో కలిసి వివిధ కార్పొరేట్, ప్రవేట్ కళాశాలల యజమాన్యాలను కలిసారు హాల్ టికెట్స్ ఇవ్వని పలు విద్యార్థులకు దగ్గరుండి హాల్ టికెట్లు ఇవ్వాలని సంస్థ యాజమాన్యాన్ని విజ్ఞప్తి మేరకు ఇప్పిం చారు.ఈ సందర్భంగా అశ్వంత్ కుమార్ మాట్లాడుతూ..ఏ ఒక్క విద్యార్థికి హాల్ టికెట్ ఆపకుండా ప్రతి ఒక్కరికి ఇవ్వాలని యజమాన్యాలకు డిమాండ్ చేశారు.ఫీజుల కోసం హాల్ టికెట్లు ఆపకుండా విద్యార్థులకు సహకరించాలని,లేని పక్షంలో కళాశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు తప్పవని ప్రవేట్ కార్పొరేట్ జూనియర్ కళాశాల యజమాన్యాలకు హెచ్చరించారు.

Printed, Published, Edited & Owned by **Rathod Vinod Kumar**, Printed At Falcon Printing Press, **SNEHITHA PUBLICATIONS** #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad Town,Sangareddy Dist: Pin :502220, State :Telangana, Published at SNEHITHA PUBLICATIONS #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad, 502220, Dist: Sangareddy, T.S., Editor: **Rathod Vinod kumar**, RNI. No. APTEL/2009/29308, Cell: 9550021491,8341021491Mail :expresstelugudaily@gmail.com